ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శనివారం | 03 మే, 2025 | పేజీలు : 08

## లేగ నర్సింహారెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని నీర్మాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లేగ నరసింహారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి శుక్రవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. వారి వెంట టిపిసిసి సభ్యుడు డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్, కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, తదితరులున్నారు.



## అధికారికి పదవీ విరమణ సహజం



### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** ప్రతి ప్రభుత్వ అధికారికి పదవి విరమణ తప్పదని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా గెజిటెడ్ అధికారులు, నాన్ గెజిటెడ్ అధికారుల సంఘాల అధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ వీడ్కోలు సమావేశానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరై బి.సి సంక్షేమ శాఖ అధికారి తాడిచెట్టి శైలజ పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని శైలజ దంపతులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి టీఎన్జీవోస్, టిజెఈ జెఎ సి చైర్మన్ బూరుగు రవి, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి టిజిఈ జెఎసి సెక్రెటరీ జనరల్, స్టేట్ టీఎన్జీవో ప్రెసిడెంట్ ఏలూరి శ్రీనివాసరావు, టీజీఈ జెఎసి డిప్యూటీ సెక్రటరీ జనరల్, స్టేట్ టీఎన్జీవోస్ జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, పదవి విరమణ ప్రతి ఉద్యోగికి సహజమని, జిల్లా ఏర్పాటు నుండి బీసీ సంక్షేమ శాఖ అధికారిగా పనిచేసిన శైలజ బిసి సంక్షేమ శాఖ తో పాటు పలు శాఖల లో అదనపు బాధ్యతలను సైతం విజయవంతంగా నిర్వర్తించారని తెలిపారు. నిబద్ధతకు మారూ పేరుగా ప్రభుత్వం పథకాలు అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు చేరే విధంగా కృషి చేస్తూ చేపట్టిన ప్రతి పదవికి వన్నె తెచ్చిన వ్యక్తి అని ప్రశంసించారు. జిల్లా లో అందరి మన్నలను పొందుతూ38 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించిన అధికారిని శైలజ ఉద్యోగ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. ఆమె శేష జీవితం సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో కొనసాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. రాష్ట్ర గెజిటెడ్ సంఘం, కేంద్ర కమిటీ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ..గత 38 సంవత్సరాలుగా బీసీ సంక్షేమ అధికారిగా పనిచేసి తన విధులను నిర్వహిస్తూనే మరొకపక్క టీజీవో జిల్లా అధ్యక్షురాలుగా అనేక ఉద్యోగ సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ ఉద్యోగ సంఘంలో శైలజ పని చేయడం జరిగిందన్నారు. ఈరోజు పదవి విరమణ పొందుతున్న సందర్భంగా మీరు ఉద్యోగానికి పదవి విరమణ తీసుకున్నారు. కానీ మీ సేవలు ఉద్యోగ సంఘానికి అవసరమని అన్నారు. ఏదైనా మా అవసరం ఉంటే రాష్ట్ర అధ్యక్షుడిగా ఎల్లవేళల మీకు సహకరిస్తానని, వారికి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీవో స్టేట్ ట్రెజరర్ ఎం.ఉపేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ జగన్ మోహన్ రావు, టిఎన్జీవోస్ భూపాలపల్లి ప్రెసిడెంట్ బూరుగు రవి, టీజీవో హనుమకొండ ప్రెసిడెంట్ మురళీధర్ రెడ్డి, టీజీవో కల్చరల్ సెక్రటరీ కోల రాజేష్ కుమార్, టీజీవోస్ రంగారెడ్డి ప్రెసిడెంట్ కె.రామారావు, జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డీవో రవి, సామ్యూల్, జిల్లా వైద్యశాఖ అధికారి మధుసూదన్, ఆర్టీవో సమ్మని, హార్టికల్చర్ ఆఫీసర్ సునీల్, ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ సునీత వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అకాల వర్షం... అపార నష్టం

### కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం బస్తాలు
### లారీల కొరతతో పేరుకుపోయిన ధాన్యం రాశులు
### ఆందోళనలో పలు గ్రామాల రైతులు



**ప్రజాపక్షం/మరిపెడ:** శుక్రవారం తెల్లవారుజామున కురిసిన అకాల భారీ వర్షానికి మండలంలో అపార నష్టం వాటిల్లింది. మరిపెడ మండలంలో ఏర్పాటుఏసిన ఐకె.ఇ, పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి. లారీల కొరత కారణంగానే కొనుగోలు కేంద్రాల్లో పెద్ద ఎత్తున ధాన్యం రాశులు పేరుకుపోయాయి. కాంటా పెట్టిన వందలాది ధాన్యం బస్తాలు సైతం తడిసిపోయాయి. ఆరుకాలం కష్టపడి వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి కుప్పనూర్చి తీర అమ్ముకునే సమయంలో రైతన్న పండించిన ధాన్యం బస్తాలు తడిసి ముద్దవడంతో కన్నీటి పర్యంతమై బోరున విలపిస్తున్నారు. మండలంలోని వీరారం గ్రామంలో పలువురు రైతులు గత నెల 13న కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చారు. మార్చరైజ్ రావడంలేదని కొద్దిరోజులు తూకం వేయడానికి బస్తాలు లేవని మరికొద్ది రోజులు, తీర ధాన్యం తూకం పెట్టాక గత వారం రోజులుగా లారీలు రాకపోవడంతో ఆలస్యమైంది. దీంతో తెల్లవారు జామున కురిసిన అకాల భారీ వర్షానికి ధాన్యం రాశులతో పాటు తూకం వేసిన బస్తాలన్నీ తడిసిపోయాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. పంట అమ్ముకోవాలన్న ఆత్రుతతో సుమారు 20రోజులుగా పడిగాపులు కాస్తున్నామని రైతులు వాపోతున్నారు. అయినప్పటికీ సంబంధించిన అధికారుల అలసత్వానికి నిర్వాహకుల నిర్లక్ష్యం తోడై కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసిపోవడానికి కారణమైందని రైతులు ఆరోపించారు. ధాన్యం తడిసిన రైతులు కొనుగోలు కేంద్రంలో ఆందోళనకు దిగారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం స్పందించిరోజులకు రెండు లారీలు చొప్పున ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రానికి కేటాయించాలని, లేనట్లయితే అకాలంగా కురిసే భారీ వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పలువురు రైతులు తమ గోడను వెల్లబుచ్చుకుంటున్నారు.

## తప్పలు లేకుండా ఓటరు జాబితాను సరి చేయాలి

### జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతినిధి:** తప్పులు లేకుండా ఓటరు జాబితాను సరిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి ,జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో ఏఈఆర్ఓలు,బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తప్పులు లేకుండా ఓటర్ జాబితాను తయారు చేయాలన్నారు. ఓటర్ జాబితా తప్పొప్పుల సవరణకు ఒక యాక్షన్ ప్లాన్ తయారు చేసుకోవాలన్నారు. ఓటర్ జాబితా నుంచి తొలగింపునకు ఫామ్ 7చిరునామా మార్పు పేరులో తప్పొప్పులు లాంటివి ఫామ్ 8 లను పరిశీలించి పూర్తి చేయాలన్నారు. ఒకే కుటుంబంలో ఉండే ఒకే గేటెడ్ కమ్యూనిటీలో ఉండే వారందరికి ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు ఉండేలా ప్రణాళిక చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాదురి, ఏఈఆర్ఓలు బిఎల్ఓలు ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## ఇవిఎం గోదాం పరిశీలన

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** ఎన్నిక సంఘం మార్గదర్శకాల ప్రకారం శుక్రవారం కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్ ఈవిఎం గోదాంలను పరశీలించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలో ఏర్పాటు చేసిన ప్రధాన ఈవిఎం గోదాములను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. భద్రతా నమోదు పుస్తకం, సిసి కెమెరాల పనితీరు, నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలు కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనగామ తహాశీల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏఓ మన్సూరి తదితరులు ఉన్నారు.

# భూభారతి ప్రకారం దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**ప్రజాపక్షం/ వరంగల్ ప్రతినిధి:** మే 5 నుంచి 20వరకు జిల్లాకు ఒక మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలని, భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కే రామ కృష్ణారావు మాట్లాడుతూ భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటులో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని ,72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పునరావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇళ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమమని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సిఎస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గదర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు. ఈ వీడియో సమావేశంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ గణపతి, డిఇఒ జ్ఞానేశ్వర్, ఆర్డిఓ సత్య పాల్ రెడ్డి సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ టాపర్ అశ్వితను సన్మానించిన కలెక్టర్




**ప్రజాపక్షం/రాయపర్తి :**రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో రాయపర్తి గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపిసి విభాగంలో జి అశ్విత 1000 మార్కులకు గాను 981 మార్కులు సాధించి వరంగల్ జిల్లా లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అధిక మార్కులు సాధించింది.కళాశాల టాపర్ గా నిలిచింది.ఈ సందర్భంగా శుక్రవారం వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన జి అశ్వితను కలెక్టర్ సత్య శారద శాలువాతో సత్కరించి మెమొంటోను బహూకరించారు. గురుకులాలలో ప్రవేటు కళాశాలలకు దీటుగా విద్యాబోధన అందించి ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నారన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ సత్య శారద భోజనం చేశారు.కళాశాల టాపర్గా నిలిచిన జి అశ్విత కు కలెక్టర్ చేత సన్మానం పొందడం ఎంతో ఆనందంగా ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సంధ్యారాణి,కళాశాల ప్రిన్సిపాల్ సరిత,వైస్ ప్రిన్సిపాల్ లీలా అధ్యాపకులు, విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీలో ఎలాంటి అవకతవకలు జరుగలేదు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జాతీయ ఆరోగ్య మిషన్నందు కాంట్రాక్టు పద్ధతిపై సీనియర్ కాంట్రాక్ట్ సూపర్వైజర్ భర్తీలో ఎలాంటి అవకతవకలు జరుగలేదని జిల్లా వైద్యాధికారి కె మల్లిఖార్జునరావు అన్నారు. కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన మారపాక ప్రేమ్‌కుమార్ చేసిన ఆరోపణలు వివిధ పత్రికలలో వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూపర్వైజర్ ఉద్యోగానికి 17 మంది దరఖాస్తు చేసుకున్నారని అర్హులనే ఎంపిక చేయడం జరిగిందన్నారు.ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా మెరిట్, రోస్టర్ విధానంలో జరిగిందన్నారు.

## ఘనంగా మేడే వేడుకలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని ఆర్టీసి డిపోలో అధికారులు, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, కార్మికుల ఆధ్వర్యంలో 139వ మేడే సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటి మెంబర్ సోమన్న మాట్లాడారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు, జిల్లా సెక్రటరీ విజయేందర్, నాయకులు సతీష్, రవీందర్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## వెల్ది కార్యదర్శిపై అవినీతి ఆరోపణలు

విచారణ చేపట్టిన డిపిఒ

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** గతంలో రఘునాథపల్లి పంచాయితి కార్యదర్శిగా పనిచేసిన కవిత రూ.9.20లక్షల గ్రామ పంచాయితి నిధులు దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆమెపై ఆరోపణలు రావడంతో శుక్రవారం డీపీవో నాగపురి స్వరూపరాణి రఘునాథపల్లి గ్రామ పంచాయితీలో విచారణ చేపట్టారు. వివరాల్లోకి వెళితే కవిత ప్రస్తుతం వెల్ది గ్రామ పంచాయితి కార్యదర్శిగా పనిచేస్తున్నారు. గతంలో ఈమె రఘునాథపల్లి పంచాయితిలో పనిచేసిన సమయంలో పన్నుల రూపంలో వసూలు చేసిన నగదును ఎస్టీవోలో జమ చేయకుండా నేరుగా ఖర్చు చేసినట్లు డీపీవో తెలిపారు. ఇది చట్టవిరుద్దమన్నారు. ఖర్చు చేసేముందు గ్రామసభ తీర్మాణం తీసుకోవాల్సి ఉంటుందన్నారు.ఇందులో ఏమైనా అవినీతి జరిగిందా ఝ లేదా ఎస్టీవోలో డబ్బులు జమచేయకుండా ఆమె సొంతానికి డబ్బులు వాడుకుందా అనే కోణంలో పూర్తిస్థాయిలో విచారణ చేస్తున్నట్లు వివరించారు. దీనిపై కలెక్టర్‌కు నివేధిక సమర్పించనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే తాను ఒక్క పైసా కూడా దుర్వినియోగం చేయలేదని, గ్రామ సమస్యల పరిష్కార నిమిత్తం వసూలైన డబ్బులలో నుంచి నేరుగా ఖర్చుచేసి వాటి తాలూకూ బిల్స్ తీసుకున్నానే తప్ప అవినీతికి పాల్పడలేదని కార్యదర్శి కవిత వివరణ ఇచ్చారు.ఈ విచారణలో ఎంపీవో వెంకటేశ్వర్లు, గ్రామ పంచాయితి కార్యదర్శి బాలకిషన్, పంచాయితి కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు భాస్కర్ ఉన్నారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములవ్వాలి

ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** దేశ ప్రజలందరు భారత రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వామ్యమవ్వాలని, రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరునిపై ఉందని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శుక్రవారం ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు మండలంలోని చెన్నూరు గ్రామంలో జై భీమ్, జై బాపు, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ సన్నాహక సమావేశం పాదయాత్రను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పోరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మంజుల భాస్కర్, బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కంచనపల్లి పిఏసిఎస్ ఇన్‌చార్జి చైర్మన్‌గా జయరాములు

**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** మండలంలోని కంచనపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇంచార్జి చైర్మన్‌గా శుక్రవారం అదేగ్రామానికి చెందిన అయిత జయరాములు ఎన్నికయ్యాడు. ఇటీవల అంతకుముందు ఉన్న చైర్మన్ రవీందర్ అకాల మరణం చెందడంతో ఇంచార్జి చైర్మన్‌గా డైరక్టర్లు జయరాములును డీసీవో కార్యాలయ అసిస్టెంట్ రిజిస్టర్ దివ్య, కంచనపల్లి ఇంచార్జి సీఈవో ప్రశాంత్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. వాస్తవానికి ఈ ఏడాది ఫిబ్రవరి 15వ తేదీ నాటికి పీఏసీఎస్ చైర్మన్‌ల కాలపరిమితి ముగిసింది. అయితే ప్రభుత్వం వీరి పది కాలాన్ని మరో ఆరు నెలలు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఖాళీ అయిన చైర్మన్ స్థానాన్ని భర్తీ చేసేందుకు డైరక్టర్లు ఇంచార్జి చైర్మన్‌ను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొల్లం (మణికంఠ) అజయ్, జనగామ వ్యవసాయ మార్కెట్ డైరక్టర్‌లు ఎండీ బాషమియా, సిద్దయ్య, మండల అధ్యక్షులు కోళ్ల రవి, నాయకులు బుచ్చయ్య, ఈశ్వరయ్య, మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

కులగణనతో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:**ఏటూరునాగారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మండలాధ్యక్షులు వినుకొల్లు చక్రవారి ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ బుచ్చయ్య హాజరై మాట్లాడుతూ దేశంలో అన్ని రాష్ట్రాల ప్రజలకు న్యాయం జరగాలంటే కులగణత తప్పనిసరి అని అత్యంత ప్రతిష్టాత్మకంగా అన్ని రాష్ట్రాల్లో కొనసాగించాలని అమలు చేసిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కర్ణ సంపత్, సీనియర్ నాయకులు ఎర్రల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు అటిక నాగేశ్వరరావు, దుర్గం దుర్గారావు, బూత్ అధ్యక్షులు అటిక కృష్ణ, చెన్న ప్రశాంత్, ఎర్రల్ల శ్రీకాంత్, బోడ రాజు, సోషల్ మీడియా ఇన్‌చార్జి దుర్గం శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి



**ప్రజాపక్షం/ మహా దేవపూర్:** అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ బాధ్యులు కుమ్మరి రాజ్ కుమార్ డిమాండ్ చేసారు. ఈ మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారికి వినతి పత్రాన్ని అందించారు.గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి మండలంలోని రైతులకు అపార నష్టం వాటిల్లిందని వెటనే ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని,తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అన్నారు.పంట నష్ట జరిగిన వాటికి నష్ట పరిహారం అందించాలని డిమాండ్ చేసామని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## రైతులను పరామర్శించిన బిజెపి నాయకుడు నారాయణ రెడ్డి



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకారం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం బిజేపీ నాయకుడు చల్ల నారాయణ రెడ్డి పరిశీలింరు. గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యం తడిసి నష్టపోయిన రైతులను పరామర్శించి మాట్లాడారు.మండలకేంద్రంలోని చెరువు వద్ద ఏర్పాటు చేయడం అధికారుల తప్పిదమే అన్నారు.కొనుగోలు కేంద్రాన్నిచెరువులో ఏర్పాటు చేయడంతో రైతులకు అపార నష్టం వాటిల్లిందని అన్నారు.రాష్ట్ర మంత్రి నిర్లక్ష్యం వల్ల రైతులు నష్టపోయారని అన్నారు.తడిసిన ధాన్యాయన్ని ప్రభుత్వం 23 వందల గిట్టుబాటు ధరతో కొనాలని,కొట్టుకుపోయిన ధాన్యానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,అడిషనల్ కలెక్టర్ తో మాట్లాడి వెటనే ధాన్యం కొనుగోలుచేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసామని అన్నారు. బిజేపీ మండల అధ్యక్షుడు రాంషెట్టి మనోజ్,నాయకులు కన్నెబోయిన ఐలయ్య యాదవ్,పూర్ణచందర్,వెంకటేష్, సాగర్ల రవిందర్,సంతు,సంపత్ రాజు,తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

## సెక్షన్ 144/163 బిఎన్ఎస్ఎస్ అమలు

## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** నీట్‌పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసిననట్లు సెక్షన్ 144/163 బిఎన్ఎస్ఎస్ అమలులో ఉన్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 4వ తేది ఆదివారం జరగనున్న నీట్ (యూజి) పరీక్ష దృష్ట్యా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్ల ఎస్పీ పరితోష్ ఫంకజ్ వివరించారు. మద్యాహ్నం 25 గంటల వరకు జరగనున్న ఈ పరీక్ష కేంద్రంలోని ఉదయం 11 గంటల నుండి మద్యాహ్నం 01.30 గంటల వరకు మాత్రమే అభ్యర్థులనుఅనుమతించడం జరుగుతుందన్నారు. పరీక్ష




కేంద్రాల వద్ద 163,బియస్ యస్ యస్ (144) సెక్షన్ అమలులో ఉంటుందని సెంటర్ల వద్ద గుంపులుగా గుంపులుగా తిరగడానికి వీలులేదని 100 మీటర్స్ ఆవాల ఉన్న అన్నీ జిరాక్స్ పాప్స్ మూసిచేయాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలు సిసి కెమెరాల పర్యావేక్షణలో ఉంటాయన్నారు. సంబందిత పోలీసు అధికారులు ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ పటిష్ట బందోబస్తు నిర్వహించాలని జిల్లా ఆదేశాలు జారీ చేసారు. అభ్యర్థులకు పరీక్షా కేంద్రానికి చేరుకునే సమయంలో ట్రాఫిక్ సమస్యను ఎదుర్కొన్నటైతే వెంటనే జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్‌నెంబర్ 8712656739కు సమాచారం అందించాలని ట్రాపిక్ ఇన్స్పెక్టర్స్ ఆదివారం ఉదయం నుండి పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఏలాంటి ట్రాపిక్ సమస్య లేకుండా చూడాలని అన్నారు. ఈ సమీక్షలో ఆదనపు ఎస్పీ ఎ.సంజీవరావు, సంగారెడ్డి డిఎస్పీ సత్తయ్యగౌడ్, ఎఆర్‌డిఎస్పీ నరేందర్ ఎస్‌బి,ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ డిసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, రూరల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, ట్రాపిక్, ఇన్స్పెక్టర్ సుమన్, ఆర్‌ఐలు రామ రావు డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# కులగణన నిర్ణయాన్ని స్వాగతించిన బిజెపి





**ప్రజాపక్షం/కమలాపూర్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కులగణన నిర్ణయాన్ని స్వాగతిస్తూ కమలాపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నేతల పిలుపు మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం జనగణనలో కుల గణనను చేపట్టనున్నట్లు కేంద్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం దేశ ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని భావిస్తూమని బిజెపి మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు బండి కోటేశ్వర్, తుమ్మ శోభన్ బాబు, కనుకుంట్ల అరవింద్, భూపతి ప్రవీణ్, బుర్ర కుమారస్వామి, పుల్ల అద్భుతరావు, పుస్కూరి అరవింద్, ఇనుగాల రత్నాకర్, మహంకాళి రమేష్, వరికోలు రాజేందర్, చేరిపెల్లి రతన్ కుమార్, మహేందర్, అకినపెల్లి రవీందర్, పబ్బు సుభాష్, శనిగరపు సంపత్, పుల్ల సంజీవ్, గుర్రం సురేష్, ఆనందం, రత్నం, మొగిళి, చిట్టి సుందరయ్య, మేడిపల్లి రాజు, బుర్ర కుమారస్వామి, బుర్ర కరుణాకర్, రావుల ఆకాష్, దేశిని రజనీకాంత్, నాసాన్ రాజు, నడ్డునూరి ప్రసాద్, సముద్రాల మొగిళి, రాజు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** బిజెపి మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో పిఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ మాట్లాడుతూ పిఎం నరేంద్రమోదీ నేతృత్వంలోని బిజెపి కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగణన తీసుకోవడం చరిత్రాత్మకమన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు రాంనరసింహారెడ్డి, నాయకులు రాంబ్రహ్మాచారి, శ్రీనివాస్, వీరకుమార్, రాజేందర్, రమేష్, రవి, శ్రీకాంత్, సత్యనారాయణ, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సంగెం :** కుల గణన నిర్ణయం తీసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి అంబేద్కర్ సెంటర్‌లో పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీప్రసాద్‌రావు ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళీ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ తీసుకున్న కుల గణన నిర్ణయం దేశ చరిత్రలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిందన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వమే వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు చంద్రమౌళి, జిల్లా కౌన్సిల్ మెంబర్ కుమారస్వామి, శేషాద్రి, సమ్మిరెడ్డి, కూతురు రాజు, పగడాల రాజు, ముల్క ప్రసాద్, దేవేందర్‌రెడ్డి, కుమార్, చేరాలు, శ్యామ్, గుండేటి పవన్ సాయి, శేఖర్, సారమ్మ, పాణి రాజు, మురళీధర్, అనిల్, రమణ, బోగ కోటేశ్వర్, అల్లం కుమారస్వామి, వీరేశం, గోపాల్, బుల్లబోయిన కుమారస్వామి, బాబు, చిర్రబాబు, భోగి సంపత్, పోలబోయిన భద్రి, నంద్యాల సతీష్, జక్కా అరుణ, వెంకటేశ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వేలేరు :** దేశంలోని అన్నివర్గాలకు సమన్యాయం జరగాలనే ఉద్దేశంతోనే ప్రధానమంత్రి నరేంద్రమోడి కులగణన చేయడానికి నిర్ణయం మేరకు ఆయన చిత్రపటానికి క్షీరాభిషేకం చేయడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు కాట్రేవుల రాజుయాదవ్ అన్నారు. శుక్రవారం వేలేరు మండలంలోని అంబేద్కర్ చౌరస్తాలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి మాట్లాడుతూ కాంగ్రెస్ విధ్వంసాన్ని అడ్డుకునేందుకు అన్నివర్గాల ప్రజలకు సమన్యాయం చేయాలనే ఉద్దేశంతోనే కులగణన చేయడం జరుగుతోందని, ఇది నరేంద్రమోదీ సర్కార్ పాలనా దక్షతకు, సంక్షేమానికి నిదర్శనమని కొనియాడారు కార్యక్రమంలో కిరణ్, శివాజి, రాము, రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

**ప్రజాఫక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** నీట్ పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. కలెక్టరేట్ కార్యాలయంలో నీట్ పరీక్షపై రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో నీట్ పరీక్ష సన్నాహక సమావేశం నిర్వహించారు. సంగారెడ్డిలోని బాలుర జూనియర్ కళాశాలలో నీట్ పరీక్షకేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలలో ఏడు పరీక్షా కేంద్రాల్లో 3.320 విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరవుతున్నారని విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాన్స్‌ఫర్మ సైన్ బోర్డులు, తాగు నీరు, పార్కింగ్, టాయిలెట్స్, వైద్యశిబిరాలు,



పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పరీక్షా కేంద్రాల్లో సిసి కెమెరా వీడియోగ్రఫీ, బయోమెట్రిక్ అటెండెన్స్‌లు ఉన్నందు వల్ల పరీక్షకేంద్రాలు అనుమతి ఇస్తారన్నారు. 1.30 అనంతరం గేట్లు మూసివేస్తారన్నారు. విజిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మాణాలు

**ప్రజాఫక్షం/కొండాపూర్ :** మండలపరిధిలోని సిహెచ్ కోనాపూర్ గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 54లో గ్రామ పంచాయతీ అనుమతులు తీసుకోకుండా బిల్డింగ్ ఏర్పాటు చేసిన ప్రధాన రహదారిపై వచ్చే పోయే ప్రయాణికులకు ఆకట్టుకునే విధంగా కటింగ్ షాప్ ,మల్లిఖార్జున కిరాణ జనరల్ స్టోర్ అనే పేరుపై వ్యాపారం కొనసాగిస్తున్నారు. మండల పంచాయతీ అధికారులతో పాటుపంచాయతీ కార్యదర్శులు చూసి చూడనట్లు ఇంతకాలం నిర్లక్ష్యం వహిస్తున్నారు. అసైన్మెంట్ భూములు రైతులు పంట పండించుకోవడానికి ప్రభుత్వం ఇస్తే ఇక్కడ 20 శాతం పంట వేసి మిగతా మొత్తం వ్యాపారం కొనసాగిస్తున్నారు. అనుమతులు లేకుండా బిల్డింగ్ వ్యాపారం చేసిన మాజీ సర్పంచులు ఎంపిటిసిలు, వారికి ఏలాంటి నోటీసులు ఇవ్వకుండా అదేవిధంగా పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వ భూమి అనితెలిసిన ప్రభుత్వ భూమిలో నిర్మాణాలు చేపట్టిన వారిపై నేటి వరకు చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా ఉన్నారు.



# బిఆర్ఎస్ పనులను తమవిగా చెప్పడం సరికాదు

**ప్రజాపక్షం, తొర్రూరు :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైన పనులను కాంగ్రెస్ ఖాతాలో వేసుకొని ప్రారంభోత్సవాలు చేయడం సరికాదని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు రామిని శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, ప్రదీప్‌రెడ్డిలు మాట్లాడుతూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు కృషితో బండ్ నిర్మాణానికి టియుఎఫ్ఐడిసి నుంచి రూ.3.50కోట్లు మంజూరు అయ్యాయని తెలిపారు. గతంలో మంజూరైన పనిని తామే కొత్తగా తెచ్చినట్లు స్థానిక ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు ప్రారంభోత్సవాలు చేయడం హాస్యాస్పదమన్నారు. తొర్రూరు పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంలో మాజీ మంత్రి దయాకర్‌రావు పాత్రనే ఉందన్నారు. పట్టణ అభివృద్ధిలో కాంగ్రెస్ ప్రభుత్వ పాత్ర శూన్యమన్నారు. పట్టణ అభివృద్ధికై గతంలో మంత్రిగా ఉన్న కెటిఆర్‌ను తొర్రూరుకు తీసుకువచ్చి రూ.25కోట్లు మంజూరు చేయించిన ఘనత మాజీ మంత్రి దయాకర్‌రావుకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నమనేని శ్రీనివాసరావు, కర్నె నాగరాజు, భూసాని ఉప్పలయ్య, రాయిశెట్టి వెంకన్న, దొనికెన కుమారస్వామి, తూర్పాటి రవి, పేర్ల జంపా, గుగులోతు శంకర్, రవి పాల్గొన్నారు.

# యూనివర్సల్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ప్రారంభం

**ప్రజాపక్షం/హనుమకొండ :** హనుమకొండ నగరంలోని రెండవ డివిజన్ రెడ్డిపురం రోడ్డులో గల జ్యోతిర్లింగాల కాలనీలో అడ్వకేట్ పి.ప్రభాకర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన లీగల్ సర్వీస్ అథారిటీ అఫ్ హైదరాబాద్ యూనివర్సల్ కమ్యూనిటీ మీడియేషన్ సెంటర్ ను శుక్రవారం హన్మకొండ జిల్లా జడ్జి పట్టాభి రామారావు, డిస్ట్రిక్ట్ లిగల్ సర్వీస్ అథారిటీ, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగర చుట్టుపక్కల ప్రాంతాలలో భూమి సమస్యలు , ఇతర సమస్యలు వచ్చిన మీడియేషన్ సెంటర్ ను సంప్రదించవచ్చని అన్నారు . పోలీస్ స్టేషన్ లలో ఎక్కువ సమస్యలు వస్తే ఇక్కడికి పంపించవచ్చని లేదా తప్పనిసరిగా అనుకుంటే కోర్ట్ ద్వారా పరిస్కారం చేసుకోవచ్చని అన్నారు. మీడియేషన్ సెంటర్ లో అందరికీ న్యాయం జరిగేలా చూడాలని మీడియేషన్ సెంటర్ కు వెళ్తే సమస్యలు పరిష్కారం అవుతాయని ప్రజలలో నమ్మకం కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేయూ ఎస్సై శ్రీకాంత్, మీడియేటర్స్ దివ్యరెడ్డి, యాదగిరి, రాజేంద్రప్రసాద్, దండు మోహన్ న్యాయవాదులు స్థానికులు పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి సంపూర్ణ సహకారం

## ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**ప్రజాఫక్షం /పటాన్‌చెరు :** కాలనీల అభివృద్ధిలో ఆయా కాలనీల సంక్షేమ సంఘాలు ప్రభుత్వానికి తోడ్పాటు అందించడంతో పాటు ప్రజలు



ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకొని రావాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్, కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన శాంతినగర్, శ్రీనగర్ జంట కాలనీల యజమానుల సంక్షేమ సంఘం కార్యాలయం నూతన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్, ప్రభాకర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయకుమార్,సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, అఫ్జల్ నర్రా బిక్షపతి కాలనీ అధ్యక్షులు అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అప్రమత్తతోనే విద్యుత్ ప్రమాదాల నివారణ



**ప్రజాపక్షం/తొర్రూరు :** వినియోగదారులు, సిబ్బంది అప్రమత్తతోనే విద్యుత్ ప్రమాదాలు నివారించవచ్చని తొర్రూరు డివిజినల్ ఇంజనీర్ జి.మధుసూదన్ అన్నారు. విద్యుత్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని నాంచారిమడూరు గ్రామంలోని రైతు వేదికలో విద్యుత్ భద్రతా వారోత్సవాలను నిర్వహించి వాల్ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన టెక్నికల్ డివిజినల్ ఇంజనీర్, సేఫ్టీ ఆఫీసర్ పెద్ది రాజం మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా రైతులు, వినియోగదారులు తీసుఉకోవాల్సిన అన్ని రకాల జాగ్రత్తలు, సూచనలను తెలియజేశారు. తొర్రూరు డివిజినల్ ఇంజనీర్ జి.మధుసూధన్ మాట్లాడుతూ 2024 2025 సంవత్సరంలో తొర్రూరు డివిజన్ పరిధిలో జరిగిన విద్యుత్ ప్రమాదాల వల్ల 16 మంది, 30 జంతువులు మృతి చెందినట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఈ ప్రమాదాలకు కారణం రైతులు, వినియోగదారులు విద్యుత్ పట్ల అప్రమత్తంగా వ్యవహరించకపోవడం వల్లే ఈ ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. నిత్యావసరమైన విద్యుత్‌ను వినియోగించుకునే సమయంలో అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇండ్లల్లో బట్టలు ఆరేసుకోవడానికి బిగించుకునే జీఐ వైర్లు పై కప్పుగా వేసుకునే ఇనుప రేకులకి షార్ట్ సర్క్యూట్ అయి కొన్ని ప్రమాదాలు జరిగాయని, అలాగే ఆకేరు వాగు వెంట ఉన్న గ్రామాల్లోని చాలామంది యువకులు చేపలు పట్టడానికి కరెంటును వినియోగించడం వల్ల కూడా ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. రైతులు తమ పొలం చుటూట జంతువుల బారి నుంచి పంటను రక్షించుకునేందుకు బిగించుకునే విద్యుత్ కంచె వలన కూడా ప్రమాదాలు జరిగి మరణిస్తున్నారని, ఈ విధంగా చేయడం చట్టప్రకారం నేరమని అన్నారు. ఎన్‌పీడీసీఎల్ పరిధిలో ఈ నెల 7 వరకు విద్యుత్ భద్రత వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు అసిస్టెంట్ డివిజినల్ ఇంజనీర్ సీ.ఎస్.చలపతిరావు, చిన్నవంగర, తొర్రూరు అసిస్టెంట్ ఇంజనీర్లు, విద్యుత్ సిబ్బంది, రైతులు, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన సొంటి రెడ్డి



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల శానార్తి పత్రికా విలేఖరి రాపోలు లక్ష్మణ్ మాతృమూర్తి రాపోలు సారమ్మ, ఇదే గ్రామానికి చెందిన ఎలికట్టే కొమరమ్మ అనారోగ్యంతో మృతి చెందగా ఇరువురి మృతదేహాలపై పూలమాలలు వేసి నివాళులర్పించి వాళ్ళ కుటుంబ సభ్యులను పరామర్శించిన టిపిసిసి సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, సొంటి రెడ్డి వెంట నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, నెక్కొండ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కుసుమ చెన్నకేశవులు, నెక్కొండ మాజీ ఎంపీటీసీ ఎదునూరి ప్రభాకర్, అప్పలరావుపేట మాజీ ఉప సర్పంచ్ ఉడుగుల అశోక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు మాజీ మంత్రి పరామర్శ



**ప్రజాపక్షం/ తొర్రూరు :** వివిధ కారణాలతో చికిత్స పొంది, ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. పట్టణ కేంద్రంలోని కవిత హోటల్ యజమాని వెంకన్న ఇటీవల అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స పొంది ఇంటికి వచ్చిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెంకన్న ఇంటికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని ధైర్యాన్ని కల్పించారు. అలాగే మండలంలోని గుర్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ కార్యకర్త పెంట కొమురయ్య మృతి చెందిన విషయం తెలుసుకొని ఇంటికి వెళ్లి కొమురయ్య చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, బిందు శ్రీనివాస్, ఎన్నమనేని శ్రీనివాసరావు, ఎస్‌కె.అంకూస్, మయూరి వెంకన్న, మేరుగు ప్రకాశ్‌గౌడ్, నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

నర్సంపేట మాజీ శాసనసభ్యుడు
పెద్ది సుదర్శన్ రెడ్డి



**ప్రజాపక్షం / నర్సంపేట :** అకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25వేల పంట నష్టపరిహారం చెల్లించాలని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పంట నష్టపరిహారం పై స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించదంలేదని, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతులకు అండగా నిలబడాలన్నారు. నిన్న రాత్రి కురిసిన అకాల వర్షానికి ,గాలి బీభత్సానికి కోతకు వచ్చిన వరి, ఇతర పంటలు నేలమట్టం కావడంతో రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. పంట కోత సమయంలో జరిగిన నష్టం రైతును మానసికంగా కృంగదీసిందని, కొన్నిచోట్ల కోతలు పూర్తి చేసుకుని అమ్మకానికి కొనుగోలు కేంద్రాల వద్ద ఎదురుచూస్తున్న రైతుల ధాన్యం వర్షానికి తడవడం జరిగిందన్నారు. ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి రైతుల్ని ఆదుకోవాలని, పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ. 25వేలు చెల్లించాలని ఆయన కోరారు. ఖానాపురం మండలంలో గత పది రోజుల క్రితం కురిసిన వర్షానికి పంట నష్టపోయిన రై తులను క్షేత్రస్థాయిలో తను పరిశీలించి అధికారులకు విన్నవించినా ఎలాంటి ప్రయోజనం లేదు, రైతులను ప ట్టించుకునే స్థితిలో గెలిచిన ప్రజాప్రతినిధులు గాని, అధికారులు గాని లేరని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ శ్రే ణులు, రైతులు రోడ్లపైన ధర్నాలు చేసిన చలనం లేదని, పోలీసుల చేత అరెస్టు చేయించారే తప్ప రైతులకు మా త్రం భరోసా ఇవ్వలేకపోయారన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో జరిగిన పంట నష్టాన్ని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పరిశీలించి రైతులకు భరోసా ఇవ్వాలన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కోలుకొండ గ్రామంలో ఇటీవల మృతిచెందిన జడల భిక్షపతి, నాయిని అయిలమ్మ, మాచర్ల ప్రవీణ్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. వారి వెంట మాజీ ఎంపీపీ సోమయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బాబు, నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## హనుమాన్ ఆలయంలో కాంగ్రెస్ నాయకుల ప్రత్యేక పూజలు

**ప్రజాపక్షం/ కమలాపూర్:** జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీలో విద్యార్థి నాయకుడి నుంచి నిత్యం పార్టీ కోసం కష్టపడుతూ తనదైన ముద్ర వేసుకున్న అటువంటి హన్మకొండ కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఉన్నటువంటి పింగిలి వెంకట్రామ్ నరసింహారెడ్డి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి కమలాపూర్ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..... దాదాపు 35 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేస్తూ జిల్లా ప్రజల కోసం కృషి చేసిన వ్యక్తి అన్నారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు జనగాని శివకృష్ణ గౌడ్, గట్టు శ్రీధర్ గౌడ్, సీనియర్ నాయకులు పెరమండ్ల పరశురాములు గౌడ్, కొండ రమేష్ గౌడ్, కొలుగునూరి కుమారస్వామి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ చేరాల రోహిత్, శనిగరపు రవి, మాజీ ఎంపిటిసి అంకూష్, కొండ రమేష్, తాటిపాముల రాములు, వంశీ, కూరల దశరథం, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు గిట్టుబాటు ధర కొనుగోలు కేంద్రాల్లోనే..



**ప్రజాపక్షం/నెక్కొండ:** రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే లభిస్తుందని రైతుఇది గమనించి కొనుగోలు కేంద్రాల్లోనే వారి పంటను అమ్ముకోవాలని వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పెద్ద కోరుపోలులో ఐకెపి మహిళా సంఘాలకు చెందిన మైత్రి గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని నెక్కొండ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి ప్రారంభించిన సందర్భంగా అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు తమ ధాన్యం అమ్ముకోవడం వల్ల మహిళా సంఘాలు కూడా పరోక్షంగా మేలు జరుగుతుందని ఆయన అన్నారు. ధాన్యం మార్కెట్ కి వచ్చేవరకు రైతు జాగ్రత్తగా చూసుకోవాలని కొనుగోలు సెంటర్లలో అధికారులు సైతం వారికి అన్ని వసతులు కల్పించాలని, ప్రస్తుత వాతావరణం అనుకూలంగా లేనందున ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితి ఉన్నందున రైతులను ఆదుకోవాల్సిన అవసరం అధికారులపై ఉందని ఆయన అన్నారు. కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గై లక్ష్మణ్, మైత్రి గ్రామైక్య మహిళా సంఘం అధ్యక్షురాలు సుమలత, కొరుపొలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమన్న, బీరవెల్లి వెంకట్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ నేత ఈదునూరి దిలీప్, నెక్కొండ మాజీ ఎంపిటిసి ఈదునూరి ప్రభాకర్, కోరే యాదగిరి, ఏపిఎం రవి, సిసి వెంకట్, ఏఈఓ రాజేష్ రైతులు, హమాలీలు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి ఉచిత శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రభుత్వం నిర్వహించే వేసవి శిక్షణ శిబిరాన్ని క్రీడాకారులందరు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాధికారి భోజన్న అన్నారు. శుక్రవారం మండలంలోని గూడూరు, చెన్నూరు గ్రామంలో జిల్లా యువజన క్రీడాకారుల అధికారి జనగామ సహకారంతో ఉచిత వేసవి వాలీబా, సాఫ్ట్‌బాల్ శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్‌వో వెంకట్‌రెడ్డి, వెంఈవో పోతుగంటి నర్సయ్య, ఎస్ఐ పవన్‌కుమార్, యాదగిరి, కోచ్ సందీప్, హెచ్ఎంలు శైలజ, రమేష్, నాయకులు పుల్లయ్య, యాక లక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ పోరాట ఫలమే నేడు కులగణనపై కేంద్రం తీసుకున్న నిర్ణయం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం హర్షనీయమని మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగిటి విద్యానాథ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ తాజా నిర్ణయంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ దార్శనికత నెరవెరబోతుందన్నారు. దేశంలో కులగణన ప్రక్రియను ప్రారంభించిన తొలి రాష్ట్రం తెలంగాణ అని రాహుల్‌గాంధీ ఆలోచనలకు అనుగుణంగానే రాష్ట్రంలో ఈ కార్యక్రమం సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం చేపట్టిందన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన పెద్ది కృష్ణమూర్తిగౌడ్

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జాటోతు నవీన్ మేన కోడలు బోడ సరోజ, విజయ్ నాయక్ దంపతుల కుమార్తె సుమలత శ్రీకాంత్ వివాహ వేడుకలకు పీఏసీఎస్ డైరక్టర్ పెద్ది కృష్ణమూర్తిగౌడ్ పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. వారి వెంట నియోజకవర్గ యూత్ ఉపాధ్యక్షులు సాయి ప్రకాశ్, నాయకులు యాకన్న, వీరన్న, శ్రీను, సోమన్న, బద్రు, గోపాల్, సీత్య, శేఖర్, నరేష్, రాజు, బాబు, యాకన్న, తదితరులున్నారు.

## పిడుగుపాటుతో కోడె మృతి



**ప్రజాపక్షం/మల్హర్:**మండలం లోని నాచారం గ్రామానికి చెందిన కన్నూరి అశోక్ రైతుకు చెందిన రూ.35వేలు విలువగల కోడె గురు వారం అర్ధరాత్రి ఈదురు గాలులతో కూడిన గాలివాన బీభత్సం సృష్టించి మెరుపులు ఉరు ములు ప్రారంభమై చలిపిడుగు పడి అక్కడిక క్కడే మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. బాధిత రైతు పూర్తి కథనం ప్రకారం గురువారం అర్ధరాత్రి ఒకేసారి ఈదురు గాలులు విస్తూ మెరుపుపులు ఉరు ములు రావడంతోపాటు తన కోడెపై చాలిపి డుగు వేసి కోడె అక్కడిక్కడే మృతి చెందిందని కన్నీరుమున్నీరైయ్యాడు.ఆర్థికంగా ప్రభు త్వం ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశా డు.

## వైద్య సర్వే



**ప్రజాపక్షం/వాజేడు:**ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్ ల ఆదే శాలతో ఎంపీఓ శ్రీకాంత్, గ్రామపంచాయతీ సెక్రెటరీ ప్రభాకర్, వైద్యాధికారి మధుకర్ ల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వాజేడు నాగారం గ్రామపంచాయతీ పరిధిలోని మలే రియా కేసులు నమోదైన పెనుగోలు కాలనీ గ్రామంలో శుక్రవారం ఫ్రైడేడ్రైడే కార్యక్ర మాన్ని నిర్వహించి గ్రామంలో వైద్య సర్వే చేసిన అనంతరం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. అనంతరం వైద్యాధికారి మధుకర్ మాట్లాడుతూ, ప్రజలు వ్యాధుల పట్ల అప్రమ త్తంగా ఉండాలని, ఇంటి చుట్టు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎండ తీవ్రత వలన వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ లు వెంకటరమణ, కోటిరెడ్డి, హెల్త్ అసిస్టెంట్ చిన్న వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశా కార్యకర్తలు శాంత కుమారి, లక్ష్మి, గ్రామ స్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల పరిధిలోని పోతులబొగుడ గ్రామంలో గొల్ల కిష్టయ్య మృతిచెందిన విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న పీఏసీఎస్ ఛైర్మన్ వెంకటరాంరెడ్డి వారి కుటుంబానికి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామకమిటి అధ్యక్షులు మంద ప్రవీణ్, చాపల భిక్షపతి, కుమ్మరి నర్సింలు, రాజు గౌడ్, సిరిగౌడ్, సుధాకర్‌గౌడ్, మంద శ్రీను, మంద భిక్షపతి, రామాగౌడ్, పందుల సత్యానా రాయణ, అల్లె సంజీవ, మంద నవీన్ తదిత రులు ఉన్నారు.

## "రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ధూళిమిట్ట విద్యార్థినులు"



**ప్రజాపక్షం/మద్దూరు/ధూళ్మిట్ట :** బాలి కల 11వ జూనియర్ అంతర్ జిల్లా సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు ధూళ్మిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 5గురు విద్యార్థి నిలు కొందూరి ప్రణతి, కొలిపాక సంజన, మేఘన, శావణి, సింధు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కర్ణాకర్‌రెడ్డి తెలి పారు. ఈ నెల 2నుండి 4వ తేదీ వరకు జగిత్యాల జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెగ్గలం సతీష్‌కుమార్ తెలి పారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను మరియు ఫిజికల్ డైరెక్టర్ వెగ్గలం సతీష్‌కుమార్‌ను, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తల్లిదం డ్రులు, గ్రామస్తులు అభినందించగా, చదువుతో పాటుగా ఆటల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభను కనబ రుస్తున్నా పాఠశాల విద్యార్థులను, ప్రొత్సహించి ఉత్తమ మైన శిక్షనలతో ముందకు తీసుకపోతున్న ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయ బృందంకు తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## రాష్ట్ర ప్రభుత్వం పాలసీని కేంద్రం అనుసరిస్తుంది

**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి అమలు చేసిన కులగణన పాలసీని కేంద్రప్రభుత్వం అమలు చేసేందుకు సన్నా హాలు చేస్తుందని సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట నియోజక వర్గం ప్రజలు 150 మందికి సిఎం సహాయనిధి చెక్కులను నియోజక వర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్‌తో కలసి లబ్దిదారులకు అంద చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ చేసిన కులగణన సర్వేను బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు హేళన చేసే విధంగా మాట్లాడాయని విమర్శిం చారు. ఇప్పుడు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ సర్కార్ చేసిన కులగణనను అన్ని రాష్ట్రాలు స్వాగతిస్తున్నట్లు తెలి పారు. ఇది కాంగ్రెస్ పార్టీ విజయనమన్నారు. తెలం గాణ రా ష్ట్రంలో అభివృద్దిలోముందుకు దూసుకెళ్తుంద న్నారు. కులగణనను చేసినందుకు రాహుల్‌గాంధీ రాష్ట్ర కాంగ్రెస్ నేతలను అభినందించటం ఆనందంగా ఉందన్నారు.రాహుల్‌గాంధీ స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రం మరింత అభివృద్ది చెందిందన్నారు. సిఎం రేవం త్‌రెడ్డి కులగణన చేయటం అద్బుతమన్నారు.దేశంలో ప్రజలు ఆయనను దీవించాలన్నారు. కాంగ్రెస్ పాలన లోనే రాష్ట్రం అన్నివిధాల సుబీక్షంగా ఉంటుందన్నారు. మరో 10 ఏండ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దీవిం చాలన్నారు. ఆంతకుముందు సిద్దిపేట జిల్లా కేంద్రంలో రాహుల్‌గాంధీ ఫ్లెక్సికి పాలాభిషేకం చేశారు. ఈకార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు బొమ్మల యాదగిరి,కలీ మోద్దీన్, ముద్దం లక్ష్మి , గంపమహేందర్‌రావు, మార్క సతీష్. సాకి ఆనంద్,రియాజ్, ఎల్లం, షాబోద్దీన్,గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**ప్రజాపక్షం/మల్హర్:**మండల కేంద్రమైన తాడిచెర్లలో కురి సిన వర్షానికి తడిసి ముద్ద యిన ధాన్యం కొనుగోలు కేం ద్రాలను శుక్రవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కు



మార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో కొను గోలుకు సంబంధించి ముఖాముఖి మాట్లాడారు. కొను గోలు కేంద్రాల ఇంచార్జ్‌లను ట్యాబ్ ఎంట్రీలను తక్ష ణమే పూర్తి చేయాలని, కొనుగోలు ప్రక్రియను వేగ వంతం చేయాలని ఆదేశించారు.
అకాల వర్షాలు వస్తున్నాయని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువ లేకుండా తక్షణమే కేటాయించిన బిల్లు లకు రవాణా చేయాలని ఆదేశిం చారు. కొనుగోలు ప్రక్రియలో తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బందులు గురి చేయొద్దని ఆ యన సూచించారు. అకాల వ ర్షాలు వస్తున్నందున కొలుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు సిద్ధంగా ఉంచాలని ఆయన తెలి పారు. కొనుగోలు జరిగిన తదుపరి రైతులకు బాధ్యత లేదని కొనుగోలు కేంద్రాలు ఇంచార్జ్‌లు పూర్తి బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్ర మంలో పౌర సరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,ఎమ్మార్వో కిరణ్ కుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మాసాయిపేటలో మార్మోగిన శంకర నామం

**ప్రజాపక్షం/వెల్దుర్తి:**మాసాయిపేట గ్రామంలోని విఠలే శ్వర క్షేత్రములో గత 4 రోజులుగా జరుగుతున్న సంస్కారసుధ వేసవి శిబిరం ఇవ్వాళ శంకర జయంతి ఉత్సవాలతో ముగిసింది. సుమారు 120 మంది విద్యా ర్థులతో ప్రతీ రోజు పండితులచే పిల్లలకు మాత పితృ భక్తి, గురు భక్తి, సత్యము, భగవన్నామ వైభవం, శంకర వైభవం వంటి అంశాలతో పాటు భజనలు, శ్లోకాలు, పోటీలు నిర్వహించారు. విద్యార్థులకు సంస్కారాన్ని, భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను బోధించడానికి నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు బ్యాగు, పుస్తకము, అల్పాహారం, మరియు ముద్రిత వనరులను అందించారు. దక్షిణామ్నాయ శృంగేరి శారదా పీఠం, వారి అనుబంధ సంస్థ అహం బ్రహ్మాస్మి వారి సౌజ న్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో శంకర జయంతి సందర్భంగా ఉదయం ఏకాదశ రుద్రాభిషేక సహిత శంకరాచార్య పూజ, అర్చన నిర్వహించి విద్యా ర్థులకు ప్రశంసా పత్రాలను, బహుమతులు సత్కరిం చారు. గ్రామంలో శంకరాచార్యుల చిత్రపటాలతో శంకర నామ భజనలతో సుమారు 100 విద్యార్థులతో శాంకర విజయ యాత్రను నిర్వహించారు. భక్తి సంగీత విభావరి, తీర్థ ప్రసాద వితరణతో 5 రోజుల వేసవి శిబిరం ముగిసింది. ఈ కార్యక్రమంలో మొదటి రోజు శ్రీమతి చాడ పద్మ, బండారు రామ్ ఫణీంద్ర రావు,



రెండవ రోజు బ్రహ్మశ్రీ. గౌరీభట్ల సోమనాథ శర్మ సిద్ధాంతి, మూడవ రోజు శ్రీమతి కోరిడే హరిణా పవన్, నాల్గవ రోజు ప్రఖ్యాత పౌరాణికులు, బ్రహ్మశ్రీ మేడిపల్లి కృష్ణమూర్తి శర్మ, తెలుగు రాష్ట్రాలకు అహం బ్రహ్మాస్మి సంయోజకులు, ప్రవీణ్ కులకర్ణి పాల్గొని వివిధ కథ లతో, ప్రసంగాలతో విద్యార్థులకు సంస్కార బోధన చేసి నారు. ప్రతీ రోజు గ్రామంలోని విద్యార్థులకు జ్ఞాన బోధన చేస్తున్న కాళోజీ, రామచంద్రం సేటు, తదిత రులు పాల్గొన్నారు. శంకర జయంతి సందర్భంగా మేడి పల్లి కృష్ణ మూర్తి శర్మ, మేడిపల్లి చక్రధర్ శర్మ, మేడిపల్లి నాగరాజు, ఆది శంకర పూజలో పాల్గొన్నారు. ఇటు వంటి కార్యక్రమాలు ప్రతీ గ్రామంలో జరగాలని, భావి భారత పౌరులైన విద్యార్థులలో భారతీయ సంస్కృతి సంప్రదాయాలను అలవరచాలని ఆలయ నిర్వాహ కులు కాసుల హరిరంజన శర్మ పిలుపునిచ్చారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం

**ప్రజాపక్షం/కొండపాక:**పదవ తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు పొంది ఉత్తమ ఫలితాలు సాధించిన పద్మశాలి విద్యార్థులను పద్మశాలి సమాజం ప్రతినిధులు కొండపాకలో శుక్రవారం ఘనంగా సత్కరిం చారు.గ్రామానికి చెందిన పేర్ల సాధిక, మావిడాల నాగచైతన్య, దూడం పావనిలు అత్యధిక మార్కులు పొందగా వారిని శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సమాజం అధ్యక్షులు మంతెన నాగరాజు, ఉపాధ్యక్షులు దూడ ఆనంద్, కార్యవర్గ సభ్యులు మంతెన యాదగిరి, పులగం రఘు, ఖ్యాతం మల్లేశం, మావిడాల బాలయ్య, మంతెన రవీందర్ మంతెన నవీన్, మామిడాల వెంకటేశం, పేర్ల రాంబాబు,మధు బాబు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## బిసివెల్ఫేర్ ఆఫీసర్ సేవలు మరువలేనివి

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:**జయశంకర్ భూపా లపల్లి జిల్లాలోబిసి వెల్ఫేర్ జిల్లా ఆఫీసర్ గా శైలజ అనేక సేవలు అందించారని, వారి సేవలు మరువలేనివని తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీపతి ప్రభాకర్ గౌడ్ అన్నారు. మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ శైలజ ఉద్యోగ విరమణ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం శైలజ దంపతులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వెల్ఫేర్ ఆఫీసర్ శైలజ ఉద్యోగ విరమణ పొందడం బాధాకరమన్నారు. 12 ఏళ్ల పాటు జిల్లాలో పనిచేయడం అభినందనీయమన్నారు. వృత్తిప రంగా ఉద్యోగ విరమణ పొందినా, ఈ జిల్లాకు తమ వంతు సేవలు అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తడక సుధాకర్ గౌడ్, నాయకులు గట్టు రవీందర్ గౌడ్, పెరుమాండ్ల తిరుపతి, తాళ్లపెల్లి సమ్మయ్య, ఏరు కొండ విజయ్, ఏరుకొండ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు రాజ్యాధికారం అందాలన్నదే బిజెపి లక్ష్యం

### బిజెపి మండల అధ్యక్షుడు బివి గౌడ్

**ప్రజాపక్షం/చిట్యాల:**బిసి లకు రాజ్యాధికారం రావాలన్నదే బిజెపి ప్రధాన లక్ష్యమని, దేశవ్యాప్త కుల గణన చారిత్రాత్మక నిర్ణయం అని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ అన్నారు. గత రెండు రోజుల క్రితం మన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రివర్గం దేశవ్యాప్త కులగనన చేయడం హర్షనియమని శుక్రవారం బుర్ర వెంకటేష్ గౌడ్ మండల కేంద్రంలో బిజెపి శ్రేణులతో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ బిసిలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రుణపడి ఉన్నారని ఎన్నో సంవత్సరాలుగా బిసిలను జెండాలు మోసే బానిసలుగానే వివిధ రాజకీయ పార్టీలు చూసాయని బిజెపి పార్టీ మాత్రం బిసిలకు రాజ్యాధికారం అందాలని బిసి కులాలు రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో ఎదగాలని, బడుగు బలహీన వర్గాల కోసం పాటుపడే పార్టీ బిజెపి అని, ఇప్పటికైన నరేంద్ర మోదీకి, భారతీయ జనతా పార్టీకి అండగా ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు,ఒబిసి మోర్చ జిల్లా అధ్యక్షుడు తీగల జగ్గయ్య, బిజెపి సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదలు మృతి



**ప్రజాపక్షం/చిట్యాల:**మం డలంలోని కొత్తపేట గ్రామా నికి చెందిన పాడి గేదెల పెంపకం దారులు ఇద్దరు తోర్నె రాములు, కొత్తపేట గ్రామానికి చెందిన ఇంకో పెంపక దారుడు పాడి గేదలు రోజు వారి లాగానే శుక్రవారం మేతకు వెళ్ళగా బుధవారం రాత్రి బీభత్సమైన గాలివానతో జడల్ పేట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధి లోని నైన్పాక కు సరఫరా అయ్యే విద్యుత్ వైర్లు తెగిపడడంతో విద్యుత్ అధికారులు చూడకపోవడంతో అటుగా మేతకు వెళ్లిన పాడి గేదలు ఆ కరెంటు వైర్లకు తలిగి అక్కడికక్కడే మృతి చెందినట్లు కొత్తపేట గ్రామ బర్ల కాపరి గ్రామస్తులకు సమాచారం ఇవ్వగా రేండు పాడి గేదెల పెంపకం దారులిద్దరు మాట్లడుతు ఒక్కొక్క పాడి గేదకు రూ.50 వేల చొప్పున నష్టం జరిగిందని పాడి గేదెల పోషకులకు విద్యుత్ శాఖ వారు ఈ నష్టన్ని చెల్లించాలని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# లబ్ధిదారుల ఎంపిక నిబంధనలకు విరుద్ధం

## మాజీ ఎస్‌సికార్పోరేషన్ చైర్మన్ వై నరోత్తం



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:**జహీరాబాద్ నియోజకవర్గానికి ఇందరమ్మ ఇండ్లు సుమారు 3500 వరకు మంజూరు కాగా లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబందనలకు విరుద్దంగా జరుగుతున్నాయని ఎస్‌సి కార్పోరేషన్ ,మాజీ చైర్మన్ వై నరోత్తం ఆరోపించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని వారికి స్వంత ప్లాటు ఉండి ఇల్లు కట్టే స్థోమత లేని వారికి దివ్యాంగులకు ,ఓంటరి మహిళలకు ,వితంతువులకు అనాథలకు పాకిపని వారికి మొదటి ప్రాదాన్యత ఇచ్చి గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాల్సి ఉండగా ఇండ్ల ఎంపిక జరిగిన తీరును పరిశీలిస్తే నిబందనలకు విరుద్ధంగా ఇండ్లు ఉన్న వారికి ఇంతకు ముందు లబ్ధిపొందిన వారికి కేటాయించినట్లు తెలుస్తున్నదన్నారు. ఈ ఇండ్లకు ప్రభుత్వం ఇచ్చేది కేవలం రూ. 5లక్షలు మాత్రమే దానికి అధికారులు ఇచ్చిన ప్లాను ప్రకారం కట్టాలంటే ఎంత వరకు డబ్బు సరిపోతుందన్నారు. ఈ అధిక వ్యయం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంటి ప్లాన్ కుదించాలని ఆపై ఇల్లు కటుకుంటే లబ్దిదారులు ఇష్టానికి వదిలాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.నర్సింలు యస్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం



**ప్రజాపక్షం/నిజాంపేట్:**నిన్నటి రోజున కులగనణ జనగణన ఒకేసారి చేపట్టాలని కేంద్ర మంత్రివర్గం తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిజాంపేట మండల కేంద్రంలో ప్రధాన మంత్రి మోదీ చిత్రపటానికి నిజాంపేట మండల శాఖ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ, గత ఏడు దశాబ్దాలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడు కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోలేదు కేవలం వారి ఓట్ల కోసమే వాడుకున్నారు. కానీ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ బద్ధ బిసి కమిషన్ ఎస్‌సివర్గీకరణ సంబంధించిన విషయంలో కూడా భారతీయ జనతా పార్టీ సహకరించడం జరిగింది. రాష్ట్రంలో బిసి కులగణన పేరు చెప్పి తప్పులు తడకగా చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడు వెనుకబడిన బహుజన గిరిజనుల కోసం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేష్, ఉపాధ్యక్షులు సిద్ధరామ్ రెడ్డి, బిజెవైఎం నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ గౌడ్, ఎస్‌టి మోర్చా అధ్యక్షులు కిషన్, బూతు అధ్యక్షులు , తదితరులు పాల్గొన్నారు.

# ఎండల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి :**ఎండలు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఎండలు, వడగాలులతో జరిగే ప్రమాదాలు పట్ల ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని శుక్రవారం ఒక ప్రకటన జారీ చేశారు. వేసవికాలంలో ప్రజలు జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నాయని, అకాల వర్షాలు వల్ల భూమి నుండి వేడి వస్తుందని, ఎండ తీవ్రత కూడా అధికంగా ఉంటున్నందున ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు ఆరోగ్య సంరక్షణ చర్యలు పాటించాలని సూచించారు. ఎండబారిన పడకుండా తగు జాగ్రత్తలు పాటించాలని, ఎండ అధికంగా ఉన్న సమయాల్లో బయటకు వెళ్లకుండా ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని, ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల మధ్య ఎండ తీవ్రత అధికంగా ఉంటుందని ప్రజలు ఇళ్లు నుంచి బయటకు రావొద్దని సూచించారు. వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృతంగా ప్రచారం చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. చిన్నారులు, వయోవృద్ధులతో ప్రయాణం శ్రేయస్కరం కాదని ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని సూచించారు. ఇంటి నుండి బయటికి వస్తే తలకు ఎండ తగలకుండా గొడుగు, కండువా,టోపితో కవరు చేయాలని సూచించారు. వడదెబ్బకు గురికాకుండా తరచుగా ఒఆర్ఎస్ ద్రావణం, మజ్జిగ, నిమ్మరసం తీసుకోవాలని తద్వారా వడదెబ్బ నుండి ఉపశమనం ఉంటుందని అన్నారు. వేడి వల్ల శరీర ఉష్ణోగ్రత పెరుగుతుందని, అలసట, నోరు ఎండిపోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే ఆలస్యం చేయక తక్షణమే సమీప ప్రభుత్వ ఆసుపత్రులల్లో వైద్య సేవలు పొందాలని తెలిపారు. అత్యవసర వైద్య సేవలకు 108 కు ఫోన్ చేయాలని సూచించారు. ఉపాధి హామీ పథకం పనులు కూలీలు ఉదయం 6 నుండి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుండి 6 గంటలు వరకు పనులు చేపించాలని, పనులు జరుతున్న ప్రదేశాల్లో రక్షణ, జాగ్రత్తలు పాటించేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

# ప్రతి గ్రామంలో జెండా పండుగ చేయాలి:మండల ఇంచార్జి



**ప్రజాపక్షం/మంగపేట:**రాష్ట్రపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు శుక్రవారం మంగపేట మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమ మండల ఇంచార్జి గుమ్మడి సోమయ్య హాజరై మాట్లాడుతూ, ఇవ్వాళ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చారని భారత రాజ్యాంగ నిర్మాత అపర మేధావి భారత రత్న బాబాసాహెబ్ డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ పై అమిత్ షా వ్యాఖ్యలు ఈ దేశ సమాజం క్షమించారనిదన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో వాడ వాడనా పల్లె పల్లెనా బలంగా తీసుకెళ్ళాల్సిన అవసరం ఎంతయినా ఉందన్నారు. జైబాపు జై భీమ్ జై సంవిధాన్ ఆశయాలకు తగ్గట్టుగానే రాష్ట్ర ప్రభుత్వం ఇక్కడ విధానాలను రూపొందిస్తుందన్నారు. రాష్ట్రంలో విప్లవాత్మక కార్యక్రమాలు తీసుకోవడం జరిగిందన్నారు. బీసి కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు. రాజీవ్ యువ వికాసం తో నిరుద్యోగ యువత కు స్వయం ఉపాధి 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా, వరి సాగుకు క్వింటా కు 500 రూపాయలు బోనస్ బీసీ రిజర్వేషన్ ఎస్సి వర్గీకరణ ఇలా మన ప్రభుత్వం చేస్తున్నా అభివృద్ధి ప్రజలకు భలంగా వివరిస్తు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు అందరు హాజరై ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలన్నారు.

# ఓ కౌలు రైతు... మీ చేతి కష్టం నేలపాలు

## గణపురం మండల కేంద్రంలో కౌలు రైతు పండించిన పంట పూర్తిగా ధ్వంసం

## ప్రభుత్వం ఆదుకోవాలని

## గుర్రం తిరుపతి అనే కౌలు రైతు వేడుకలు

**ప్రజాపక్షం/గణపురం:**గణపురం మండలంలోని బుధవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ఓ కౌలు రైతు ఆరుకాలం కష్టించి పండించిన ధాన్యాన్ని చేతికి వచ్చే లోపే చెడగొట్టుకో వానలు కౌలు రైతులను నిండా ముంచేసాయి. దీంతో మండలంలోని కవులు రైతులకు చెడగొట్టు వానాలతో చేతికందిన పంట నేలమట్టమై పుట్టదుక్కంలో మునిగిపోయారు. గణపురం మండలానికి చెందిన గుర్రం తిరుపతి అనే కౌలు రైతు 10 ఎకరాలు కౌలు తీసుకొని వరి పంట సాగు చేశాడు. అదేకరాల వారి పంటను పండించడానికి సుమారుగా రూ.4 లక్షల వరకు అప్పు చేసి మరి పంట పెట్టుబడి పెట్టి పంటను పండించాడు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయంలోనే బుధ, గురువారం రోజుల్లో రాత్రిళ్ళు కురిసిన కురిసిన అకాల వర్షానికి వరి పంట మొత్తం నీట మునిగి చేనులో గింజ లేకుండా మొత్తం నీట మునిగి, పనికి రాకుండా పోయింది. పది ఎకరాల్లో మొలక నాటిన నుండి నాలుగు లక్షల దాకా పెట్టుబడి అయ్యిందని, అప్పు చేసి సాగు చేస్తే పంట అంతా రకాల వర్షం వల్ల నోటికాడి బుక్క నేలపాలయ్యిందన్నాడు. ఇంకో మూడు రోజులు ఆగితే వరి పంట కోసి కొనుగోలు కేంద్రానికి విక్రయించే వాడినని వాపోయాడు. వరి కొనుగోలు చేస్తే సుమారు రూ. 5 లక్షల దాకా చేతికి వచ్చేవని తెచ్చిన అప్పు పోను చేతిలో ఒక లక్ష మిగిలినవి అని ఆవేదన వ్యక్తం చేశారు. కావున సమగ్రమైన సర్వే చేసి నష్టపోయిన వరకు ప్రభుత్వ ఆదుకోవాలని కౌలు రైతును ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు.



# టిజి సీడ్స్ గోడపత్రిక ఆవిష్కరణ

## సంగారెడ్డి జిల్లా కలెక్టర్, వల్లూరుక్రాంతి



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:**తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ రైతులకు దిగుబడులను ఇచ్చే నాణ్యమైన విత్తనాలను సరసమైన ధరలకు అందిస్తుంది ,నాణ్యత ప్రమాణలకు అనుకూలంగా నిపుణుల పరివేక్షణలో ఉత్పత్తి చేయబడిన , విత్తన పరీక్ష కేంద్రలో ధ్రువీకరించబడిన విత్తనాలను రైతులకు వానాకాలం 2025 సీజన్లో ( సంవత్సరంలో అందుబాటులో ఉంచడం జరిగింది. రైతుల సౌలభ్యం కొరకు అన్ని మండలంలో పిఏసిఎస్, ఎఆర్ఎస్‌కె,డిసిఎమ్ఎస్,డాలర్ల వద్ద విత్తనాలు లభించుచున్న టిజిసీడ్స్ యొక్క సొంత విక్రయ కేంద్రాలలో 6 శాతం వరకు డిస్కౌంట్లో ఇలాంటి రవాణా ఖర్చులు లేకుండా మీ గ్రామాలకుఅందించడం టిజిసీడ్స్ దగ్గర దొరకే విత్తనా రకాలు కెఎన్ఎం 1638,ఆర్ఎన్ఆర్, 15048, బిపిటీ 5204, జెజిఎల్ 27356,ఎంటీయు 1010. కెఎన్ఎం, 118, జేజిఎల్ 24424, ఆర్ఎన్ఆర్ 28325, ఎంటియు 224, గల రకాలు అందుబాటులో ఉన్నాయి టీజి సీడ్స్ గోడపత్రికను సంగారెడ్డి జిల్లా కలెక్టర్, వల్లూరు క్రాంతి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్, కలెక్టర్ మాధురి జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్, అందోల్ ఆర్‌డిఓ పాండు టిజి సీడ్స్ రీజినల్ మేనేజర్ కోటిలింగం పాల్గొన్నారు.

# నేటి నుంచి బ్రహ్మంగారి జాతర

**ప్రజాపక్షం/రేగోడు:**మెదక్ జిల్లా రేగోడు తెలంగణ రాష్ట్రంతోనే ఏకైక సమాధి బ్రహ్మంగారి మఠంగా రేగోడులోని ప్రసిద్ధి చుందింది బ్రహ్మంగారి మఠంగా ఆవరణలో శరభాక లింగమయ్య మహరాజ్ 75 వ వార్షిక ఆరాధన మహోత్సవాలను ఈ నెల రెండు నుంచి వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు మూడవ తేదీన గజస్థంభాల ప్రతిష్ఠాపన ఆలయ శిఖరాల ప్రతిష్ఠాపన శరవాక లింగమయ్య విగ్రహ ప్రతిష్ఠాపనతో పాటు నూతనంగా సుబ్రహ్మణ్యస్వామి కాలభైరవ స్వామిఈశ్వరి దేవి దత్తాత్రేయులు ఆదిశంకరాచార్యులు శివలింగం నంది నాగులు బలిపీఠాల ప్రతిష్ఠాపన చేయనున్నట్లు ఆలయ పూజారి శివకుమార్ చారి తెలిపారు ఈ విగ్రహ ప్రతిష్టాపన వీరబ్రహ్మేంద్ర శైవగామ వేద సంస్కృత పాఠశాల నిర్వాహకులు అప్పసముద్రం చంద్రశేఖరచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు గోవిందమ్మ ఆరాధన కుంకుమ అర్చన బండ్లు 7 న మహు నైవేద్యం ఎనిమిదిన్న రథోత్సవం కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు నాలుగో తేదీ నుంచి శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి దుర్గమ్మదేవిబయలు నాటకాలను ప్రదర్శన జరుగుతుందని అన్నారు

# పాలిసెట్ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

## పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిఫల్ పి. జానికి దేవి

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి:**సంగారెడ్డి లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలలో పాలిసెట్ 2025 దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ప్రిన్సిఫల్ పి. జానికి దేవి ఒక ప్రకటనలో తెలిపారు.పాలిసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకున్న పదో తరగతి ఉత్తీర్ణులైన బాల బాలికలు ఈ నెల 5న ప్రారంభించనున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మే 13న, పాలిసెట్ పరీక్ష జరగనున్నందున్న అభ్యర్థులు పూర్తి వివరాలకు పోన్ నంబరు 8008449859లో సంప్రదించాలన్నారు.

# పెద్దాపూర్ గ్రామంలో రేణుక మాత ప్రతిష్టా మహోత్సవాలు

**ప్రజాపక్షం/సదాశివపేట:** సదాశివపేట మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో శ్రీ రేణుక మాత ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా శుక్రవారం నాడు ఉదయం అమ్మవారికి నిత్యార్చన ,గంగాపూజ, గంగాజలం ,తీసుకు రావడానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అమ్మవారి విగ్రహానికి భక్తి శ్రద్ధలతో గంగా జలంతో అభిషేకం చేయడం జరిగింది. అనంతరం అర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆలయ కమిటీ ఆద్వర్యంలో మహాఅన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది.

# ఆర్మూర్ కెజిబివిలో సమ్మర్ క్యాంప్

**ప్రజాపక్షం / ఆర్మూర్ :**రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు సమగ్ర శిక్ష తెలంగాణ ఆద్వర్యంలో కెజిబివిలో ఆర్మూర్‌లో ఈనెల 5వ తేదీ నుంచి 20 వరకు జిల్లా స్థాయి సమ్మర్ క్యాంప్‌ను రెసిడెన్షియల్ మోడ్‌లో నిర్వహించనున్నారని డాన్స్, మ్యూజిక్, స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్ స్కిల్స్, పెయింటింగ్ వంటి అంశాల్లో శిక్షణపొందటానికి ఆసక్తిగల విద్యార్థినిలు ఆర్మూర్ కెజిబివిలో ఈనెల 2వ తేదీ నుంచి 4 వరకు ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు పేర్లు నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి. అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

# దూమపానం చేసిన వ్యక్తులతో చెట్లకు నీళ్లు పోయించిన జడ్జి

ప్రజాపక్షం/ఎడపల్లిః నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ అంగన్ వాడీ కేంద్రం వద్ద దూమపానం చేస్తూ పట్టుబడిన వ్యక్తులకు బోధన్ 2క్లాస్ మేజిస్ట్రేట్ శేష తల్ప సాయి కోర్టు ఆవరణలో చెట్లకు నీళ్లు పోయాలని తీర్పు వెల్లడించారని ఎడపల్లి పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ... గత నెల 12న ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఏఆర్పీ క్యాంప్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పరిమితికి మించి మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడటం జరిగిందని, అతనిని బోధన్ కోర్టులో హాజరు పర్చగా జడ్జి శేష తల్ప సాయి రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని తెలిపారు. అలాగే ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రం వద్ద దూమపానం చేస్తూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులకు బోధన్ కోర్టు జడ్జి వినూత్నంగా తీర్పు వెల్లడించారు. వారికి కోర్టు ఆవరణలో చెట్లకు నీళ్లు పోయాలని తీర్పు వెల్లడించారు. ఇలా బోధన్ కోర్టు జడ్జి వెల్లడించే తీర్పులపై జనాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే వైవిధ్యంగా తీర్పులు వెల్లడిస్తే తప్పులు చేసేందుకు జనాలు జంకుతారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ఇళ్ల సర్వే పరిశీలించిన సబ్ కలెక్టర్



**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ మండలంలోని పెంటాకుర్దు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వేను బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో శుక్రవారం పరిశీలించారు. గ్రామంలో నిర్మిస్తున్న ఇళ్లను పరిశీలించారు. ఇళ్ల నిర్మాణ దశలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలపై లబ్ధిదారులతో మాట్లాడారు. అనంతరం ఇళ్ల నిర్మాణ లబ్ధిదారుల సర్వేని పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ బాల గంగాధర్, ఎంపిఓ మధుకర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు నాగేశ్వర రావు తదితరులు ఉన్నారు.

# గ్రామాల్లోకి అనుమతి లేని సేంద్రియ ఎరువులు : డి.ఏ.ఓ అంజి ప్రసాద్



**ప్రజాపక్షం/సోన్ :** పసుపు మొక్క జొన్న పంటలో సేంద్రియ ఎరువుల వినియోగం రైతులు సుస్థిర వ్యవసాయ విధానాలపై సోన్ మండలంలోని పాక్ పట్ల గ్రామంలో శుక్రవారం జిల్లా వ్యవసాయాధికారి అంజి ప్రసాద్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.వీరు మాట్లాడుతూ భూసార పరీక్షలు ప్రతి రైతు విధిగా చేసుకొని సిపార్సు చేసిన రసాయన ఎరవులు మాత్రమే వాడాలని,రసాయన ఎరువుల వినియోగం తగ్గిస్తూ సేంద్రియ ఎరువుల వినియోగం పెంచి మంచి నాణ్యమైన పంట దిగుబడులు పొందాలని,గ్రామాల్లోకి అనుమతిలేని సేంద్రియ ఎరువు పేరుతో రైతులకు అంటగట్టే ప్రయత్నం చేస్తున్నారు.వాటి పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ సంచాలకులు విద్యాసాగర్,మండల వ్యవసాయాధికారి వినోద్ కుమార్,ఏఈఓ అశోక్ కుమార్,విశ్వా ఆగ్రో టెక్ సంస్థ సీఈవో సుభాస మేనేజర్ కృష్ణ పాల్గొన్నారు.తదనంతరం భూసార పరీక్ష నిర్వాహకురాలు షహనాజ్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కేవలం 5 నిమిషాల్లో భూసార పరీక్ష చేశారు.రైతులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.

# బాలికల భవిష్యత్ కి బలమైన బాట బాలశక్తి

## కలెక్టర్ అభిలాష అభినవ్..



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** బాలికల భవిష్యత్ కోసం నిర్మల్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా బాలశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు.హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ సంస్థలో రాష్ట్రంలోని 33 జిల్లాల విద్యాశాఖ అధికారులు,రీజినల డైరెక్టర్లకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర పాఠశాల,విద్యాశాఖ సెక్రటరీ యోగితారాన అహ్వానం మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బాలికల కోసం నిర్మల్ జిల్లాలోని 57 వసతి గృహ పాఠశాలలలో అమలవుతున్న బాలశక్తి కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్మల్ జిల్లాలో విజయవంతంగా అమలవుతున్న బాలశక్తి కార్యక్రమంలోని నాలుగు కీలక అంశాలైన హెల్త్ అండ్ వెల్నెస్,ఫైనాన్షియల్ లిటరసీ,స్కిల్ డెవలప్‌మెంట్,ఎన్స్పోజర్ విజిట్స్ పై విస్తృతంగా వివరించారు.బాలశక్తి కార్యక్రమంలో ఆరోగ్యం,వెల్నెస్,ఆర్థిక అవగాహన,నైపుణ్య అభివృద్ధి,సామాజిక సంస్థల సందర్శనలపై కేంద్రంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.కోడింగ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంతటి స్కిల్ కోర్సులు అమలు చేస్తున్నామని తెలిపారు.నిర్మల్ జిల్లాలోని 57 వసతిగృహ పాఠశాలల విద్యార్థులు చారిత్రాత్మక ప్రదేశాలు,ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించడంతో వారికి విశేష అనుభవం లభించిందని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డీ డైరెక్టర్ రమేష్,జాయింట్‌డైరెక్టర్ లక్ష్మీ నరసమ్మ,జిల్లాల విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 5 నుంచి వెన్యూ సదస్సులు నిర్వహించాలి



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** భూ భారతి చట్టం అమలులో భాగంగా మే 5 నుంచి 20 వరకు జిల్లాలోని ఒక్కో మండలంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు.శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు,సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్‌లతో కలిసి మంత్రి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో హైదరాబాద్(ఎంసీఆర్ ఎచ్‌ఆర్డీ) నుండి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు.ఈ సదర్భంగా మంత్రి మాట్లాడుతూ,పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన నాలుగు మండలాల్లో ఇప్పటి వరకు 12,759 దరఖాస్తులు వచ్చాయని,రాష్ట్రవ్యాప్తంగా రాబోయే సదస్సుల్లో సుమారు 15 లక్షల దరఖాస్తుల పరిశీలనలో పారదర్శకత పాటించాలని,ప్రతి దరఖాస్తును మే నెలా ఖరులోపు పూర్తిగా పరిశీలించి,జూన్2 నాటికి పరిష్కరించాలని తెలిపారు.దరఖాస్తు చేసుకునే ప్రజలకు సాయం చేసేందుకు గ్రామ స్థాయిలో హెల్ప్‌డెస్కులు ఏర్పాటు చేయాలని,ప్రభుత్వ భూముల్లో పొజిషన్ ఉన్న నిరుపేదలకు పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.పట్టాల ఉండి పొజిషన్ లేకపోయినా,తగిన దశల వారీగా పరిశీలన చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల సమాచారం పత్రికలు,మీడియా ద్వారా అభ్యర్థులకు తెలియజేయాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్,కిషోర్ కుమార్,ఆర్డీఓ లు రత్న కళ్యాణి,కోమల్ రెడ్డి,హోసింగ్ పిడి రాజేశ్వర్,ఏ.డి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ సుదర్శన్,మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్,తహసీల్దార్లు,తదితరులు పాల్గొన్నారు.

# నీరు గారిన మొక్కల లక్ష్యం...?

## నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 37 లక్షల పైగా లక్ష్యం...!!

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** రాష్ట్ర ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టింది. మొదటి దశ 37 లక్షల పైగా కాగా మొక్కల లక్ష్యం కాగా ఇప్పటివరకు లక్ష్యం పూర్తికాక,పెట్టిన మొక్కలను సంరక్షించే బాధ్యతను విస్మరించారని విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మొక్కలు మాత్రం కానరావటం లేదు. ఇతర శాఖలు కూడా లక్ష్యం పూర్తి చేయలేదని విమర్శలు లేకపోలేదు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా 37 లక్షల మొక్కలు నాటేందుకు టార్గెట్ ఇచ్చారు. స్వచ్ఛదనం పచ్చదనం పేరుతో గ్రామాల్లో కార్యక్రమం చేపట్టారు.గత ప్రభుత్వం హయాంలో హరితహారం కార్యక్రమం పేరుతో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వన మహోత్సవం పేరుతో మొక్కల నాటే కార్యక్రమం చేపట్టింది.సదుద్దేశంతో చేపట్టిన ఈ కార్యక్రమం అధికారులు,ఉద్యోగుల నిర్లక్ష్యంతో అబాసు పాటౌతుందని పలువురు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ లక్ష్యాన్ని,మంచి ఉద్దేశాన్ని నీరు గార్చటమేకాక,అడపా దడపా,అక్కడక్కడ నాటిన మొక్కలకు సైతం రక్షణ చర్యలు తీసుకోక పోవటం సరైంది కాదని పలువురు విమర్శిస్తున్నారు. గ్రామ పంచాయతీలకు మొక్కల పెంపకం ఏర్పాటుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. గ్రామాల్లో అంతర్గత రహదారుల,ప్రధాన రహదారుల ఇరు ప్రక్కల,ఖాళీ ప్రదేశాలలో,ప్రభుత్వ కార్యాలయాలు,నివాస ప్రదేశ ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటే కార్యక్రమం అందరికీ తెలిసిందే,మొక్కలు నాటేందుకు ఒక్కో గొయ్యికి సూమారు 72 రూపాయలు వరకు చెల్లిస్తుంది.

ఇతర చర్యలకు 24 రూ పాయల వరకు చెల్లిస్తారు. నాటిన మొక్కలను కాపాడేందుకు ప్రతి నాలుగు వందల మొక్కలకు ఒక వాచర్ నియమించి రోజుకు 300 రూపాయల ఖర్చు ఇస్తున్నారు. ప్రభు త్వం ఒక్కో మొక్కకు 100 రూపాయల నుంచి 150 రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు వినికిడి.ఇంత చేసినప్పటికీ అధికారుల నిర్లక్ష్యం,ఉద్యోగుల పర్యవేక్షణ పట్టించుకోక పోవడం వంటి లోపాల కారణంగా నాటిన మొక్కలు మాయమైపోతున్నాయి.ఇప్పటికైనా అధికారులు మొక్కల రక్షణకు సమగ్ర చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ మండలం చింతగూడ కోయవాగు గ్రామంలో మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను కమిటీ సభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సత్యంశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా బర్ల కిరణ్ కుమార్, కోశాధికారిగా రాచకొండ జగ్గారావులను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గాన్ని కమిటీ సభ్యులు శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ఈ అవకాశం ఇచ్చిన మున్నూరు కాపు కుల బాంధవులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కుల సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని, అభ్యున్నతికి తోడ్పడతామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు తన్నీరు సురేష్, ముదాం మల్లేష్, బర్ల కొండయ్య, అంగల దేవయ్య, మదునయ్య, యువకులు పిర్సింగుల వినోద్, గాజుల ప్రశాంత్, మలిశెట్టి మల్లేష్, రాజశేఖర్, స్వామిశెట్టి రాజు, అంగల చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# మే 01నుండి 31 వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 01మే నుండి 31 మే వరకు,జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల శుక్రవారం రోజు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు,ఊరేగింపులు,ధర్నాలు జరుపరాదు,నిషేదిత అయుధములను వాడరాదు.ప్రజలకు ఇబ్బంది,చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను,జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం,రాళ్ళను జమ చేయుట,ధరించి సంచరించుట వంటివి నిషేదం,లౌడ్ స్పీకర్‌లు,డీజేలు వంటివి కూడా ఈ సమయంలో నిషేదము,నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పీ పేర్కొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయంలో మధ్యాహ్న భోజనం



**ప్రజాపక్షం/బోధన్:** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఇస్కాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి అన్నదాన కార్యక్రమాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో ప్రారంభించారు. కార్యాలయానికి రిజిస్ట్రేషన్ కోసం వచ్చే వారి సౌకర్యార్థం ఇస్కాన్ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ విఠల్ తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం ఉచిత భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వరుణ్, ఇస్కాన్ ప్రతినిధులు అశోక్, ఆత్మ నిత్యాఇదాస్, కేశవ ప్రభు యాదవ్, నర్సింలు ప్రభు, రాధిక, కృష్ణ ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# బాన్సువాడ ఇన్‌చార్జి ఎంపిడివోగా ముజాహిద్

**ప్రజాపక్షం / బాన్సువాడ :** బాన్సువాడ ఎంపిడివో బషీరుద్దీన్ ఇటీవల ఉద్యోగ విరమణ పొందడంతో ఎంపిడివో కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ముజాహిద్ శుక్రవారం ఇన్‌చార్జి ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీల నిర్వహణతో పాటు, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.